# సాక్షి పదవతరగతి మాదిరి ప్రశ్నాపత్రము – (2019-20)

## మాదిరి ప్రశ్నాపత్రము – 3

## (భూగోళ శాస్త్రము – అర్థశాస్త్రము)

## సాంఘికశాస్త్రము (NEW MODEL) పేపరు – 1

**సమయము: 2.45ని:** **మార్కులు:50**

సూచనలు:

1. ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15నిమిషాలు. జవాబులు వ్రాయడానికి 2.30 గంటలు కేటాయించబడింది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వేరే జవాబు పత్రంలో వ్రాయాలి
3. ప్రశ్నపత్రంలో నాలుగు బాగాలుంటాయి
4. సెక్షన్ -4 లో ఏదోఒక ప్రశ్నకు (Internal choice) జవాబు వ్రాయాలి.
5. జవాబులు స్పష్టంగానూ అర్థమయ్యేవిధంగా ఉండాలి

---

### సెక్షన్ -1

గమనిక:


i. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి

ii. ప్రతి ప్రశ్నకు సమానమార్కులు వుంటాయి. 12X1/2=06

---

1. ఒకదేశం వాణిజ్య అవరోదాలను విధించడానికి ఇది ప్రధాన కారణం.
   - వినియోగదారుల ఆసక్తిని కాపాడటం
   - అభివృద్ధిచెందిన దేశాలను రక్షించడం
   - స్వదేశీ ఉత్పత్తిదారులను రక్షించడం
   - రాజ్యాంగ చట్టాలను కాపాడటం

2. చిప్కో ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం
   - చెట్లను కాపాడడం
   - నదులను కాపాడడం
   - జంతువులను కాపాడడం
   - గ్రామాలను కాపాడడం
3. బహుళజాతి కంపెనీకి ఒక ఉదాహరణనిమ్ము
4. వాణిజ్యము, ఫైనాన్స్, కమ్యూనిటీ సర్వీసు మొదలైనవి ----- రంగానికి చెందినవి.
   - ప్రాథమిక రంగము
   - ద్వితీయ రంగము
   - పై రెండు రంగాలకు చెందినది
   - సేవారంగము
5. క్రిందివాటిలో అత్యధిక ఉష్ణోగ్రత గల ప్రాంతము
   - ఢిల్లీ
   - జైపూర్
   - చెన్నై
   - లేహ్
6. క్రింది జతలలో ఏది సరియైనది
   - ఎ బుక్ బిఫోర్ దె పాస్ (A Book before they pass) - సంచార జీవనం (Nomadic live)
   - స్థిరనివాసము (settled life) - పారిశ్రామిక విప్లవం
   - సైలెంట్ స్ప్రింగ్ - అరుంధతీ రాయ్
7. సరియైన పదంతో క్రింది కాళీ బాక్సును నింపుము




www.sakshieducation.com

8. ఆదిమమానవుని సంబంధించి క్రిందివాటిలో సత్యమైనది.

- అతను వ్యవసాయం చేయలేదు
- అతను ద్వితీయ శ్రేణి జీవనాన్ని అనుసరించాడు

9. ఒక హెక్టారు భూమిలో పనిచేసే రైతును ఇలా అంటారు.

- మద్యతరగతి రైతు
- చిన్నకారు రైతు
- భూస్వామి ( పెద్దరైతు)
- ఆధునిక రైతు.


10. క్రింది వాటిలో భారతీయ కంపెనీ ఏది?

- హెూండా
- నోకియా
- టా టా మోటార్స్
- పెప్సీ కోలా

11. పిల్లలలో పోషకాహార స్థాయిని అంచనా వేయడానికి క్రింది వాటిని కొలమానంగా తీసుకొంటారు

- ఎత్తు
- బరువు
- పై రెండునూ
- విద్య

12. క్రింది గ్రాఫ్ దేనిని గూర్చి తెలియజేస్తుంది.




www.sakshieducation.com

## సెక్షన్ -2

గమనిక:

i. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయలి

ii. ప్రతిప్రశ్నకు మార్కులు సమానం. 8X1 = 8

13. జీవ నదులకు ఆదారం ఏమిటి?

14. తలసరి ఆదాయమును నిర్వచింపుము.

15. క్రిది పట్టికను చదివి దిగువ ప్రశ్నలకు జవాబులిమ్ము.

(మూడు రంగాలలోని ఉపాది)

| సెక్టారు | ఉపాది (%) | |
|---|---|---|
| వ్యవసాయము | 1972-73 | 2011-12 |
| | 74 | 53 |
| పారిశ్రామిక రంగము | 11 | 22 |
| సేవా రంగము | 15 | 25 |

ప్రశ్న: ఏ రంగంలో ఉపాది అవకాశాలు తగ్గే విదంగా ఉన్నాయి?

16. ఏ అక్షాంశము భారతదేశాన్ని రెండుగా విభజిస్తున్నది?

17. బ్రహ్మపుత్రానది జన్మస్థానం ఏది?

18. జనగణన అనగానేమి?

19. బెర్హంపురం ఏ జిల్లాలో ఉన్నది?

20. దిగువ చిత్రంపై నీ అభిప్రాయమును చెప్పుము.



## సెక్షన్ -3

గమనిక:

iii. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయలి


iv. ప్రతిప్రశ్నకు మార్కులు సమానం. 8X2 = 16

---

21. కరువులవల్ల రైతులు ఎధుర్కొంటున్న సమస్యలపై తహసిల్దార్ కు(MRO) ఒక లేక వ్రాయుము.

22. భారతదేశంలోని స్థానిక పరిశ్రమలపై ప్రపంచీకరణ ప్రభావాన్ని అంచనావేయుము.

23. దిగువ ఇచ్చిన పై చార్టును చదివి దిగువ ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.




**ప్రశ్నలు:**

i. ఏ సెక్టారులో అత్యధిక పెరుగదల కలదు?

ii. G.D.P లో వ్యవసాయరంగం శాతం ఎందుకు తగ్గుతున్నది?


24. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఏవేని రెండు దోషాలను పేర్కొనుము.

25. సుస్థిర అభివృద్ధి అనగానేమి?

26. నీటిని పొదుపుగా వాడడం పై రెండు నినాదాలు వ్రాయుము.

27. జెట్ స్ట్రీములు అనగానేమి?

28. క్రింది భారతదేశ పటంలో పశ్చిమకనుమలు మరియు హిమాలయాలను గుర్తించండి.





www.sakshieducation.com

## సెక్షన్ -4

గమనిక:

i. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయలి

ii. (అంతర్గత ఎంపిక కలదు)ఏదేని ఒక ప్రశ్నకు మాత్రమే జవాబు వ్రాయుము.

iii. ప్రతిప్రశ్నకు మార్కులు 4 5X4 = 20

29. భారత భూబాగంలోని ఏ వేని నాలుగు ప్రధాన భూస్వరూపాలను గూర్చివ్రాయుము.

లేదా

అంతర్జాతీయ వలస అనగానేమి? దానికి గల కారణాలు మరియు దాని ప్రభావమును వివరించుము.

30. "పట్టణీ కరణ అనునది ఒక అంతర్జాతీయ సమస్య" వ్యాఖ్యానించుము.

లేదా

భారతదేశంలోని బహుళజాతి సంస్థలు ప్రపంచీకరణవల్ల చాలా ప్రయోజనాలు పొందాయి. వివరించుము.

31. దిగువ పట్టిక ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులిమ్ము.

పట్టిక 5 : 2017 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయుః ప్రమాణం సంవత్సరాలలో | అక్షరాస్యత | ప్రపంచ మానవ అభివృద్ధి సూచిలో స్థానం |
|---|---|---|---|---|
| శ్రీలంక | 11,326 | 75.5 | 92.6 | 76 |
| భారతదేశం | 6,386 | 68.8 | 74.04 | 130 |
| పాకిస్తాన్ | 5,331 | 66.6 | 60.0 | 150 |
| మయన్మార్ | 5,567 | 66.7 | 93.1 | 148 |
| బంగ్లాదేశ్ | 3,677 | 72.8 | 61.5 | 136 |
| నేపాల్ | 2,471 | 70.6 | 64.7 | 149 |

**ప్రశ్నలు:**

i. పాఠశాల వర్షిక సగటు అనగానేమి? నిర్వచింపుము?


ii. జీవన ప్రమాణంలో ఏ దేశం మెరుగ్గా వుంది?

iii. అన్ని రంగాలలోనూ మెరుగ్గా వున్నదేశం ఏది?

iv. ఒక దేశానికి చెందిన మానవ అభివృద్ధి సూచీలో (HDI) ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకొంటారు.

లేదా

క్రింది గ్రాఫ్ ను చదివి దిగువ ప్రశ్నలకు సమాదానములు వ్రాయుము.




ప్రశ్నలు:

i. ఏ సంవత్సరంలో జనాబా తగ్గింది?

ii. ఎన్ని సంవత్సరాలకు ఒకసారి జనగణన చేస్తారు?

iii. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ఎందుకు జనాబా పెరిగారు?

iv. జనాభా విస్ఫోటనంతో కలిగే సమస్యలు ఏవి?

32. భారత దేశంలోని రుతుపవన వ్యవస్థను గూర్చి వ్రాయుము.

లేదా

మీ ప్రాంతంలోని చౌకదరల దుకాణం పనిచేయు విదానాన్ని గూర్చి వ్రాయుము.

33. క్రింది ప్రపంచ పటంలో ఐక్యరాజ్యసమితిలోని ఏవేని నాలుగు శాస్విత సబ్యదేశాల పేర్లను వ్రాయుము.

లేదా


క్రింది ప్రాంతాలను ప్రపంచ పటంలో గుర్తించండి.

i. పోర్చుగల్

ii. నైజీరియా

iii. చిలీ

iv. జపాన్



www.sakshieducation.com